నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 3 జనవరి 2023



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో దోండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి సోమవారం నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవ తెలంగాణ ప్రతి అక్షరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వార్తలను ప్రజలకు అందజేస్తున్నారని ఆయన అన్నారు. తాము చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు పత్రిక ముఖాన తెలియజేస్తున్నందుకు పత్రికా యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.బాలానగర్ నవ తెలంగాణ విలేకరి యాదయ్య, రాజాపూర్ విలేకరి చందర్ ,బిచ్చు నాయక్ ,అభిమన్యు రెడ్డి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.





దరి చేర్చని ధరణి

- లక్షల ఎకరాలకు అందని రైతుబందు
- పోడు రైతులదీ అదే పరిస్థితి
- పథకాలు ఏవైనా ప్రజలకు దూరమే
- మళ్లీ పెరిగిన గ్యాస్ ధరలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో లక్ష 50 వేల ప్రభుత్వ భూములున్నాయి.దళితులు వెనకబడిన తరగతులకు చెందిన వారు సాగు చేసుకుంటున్నారు.మరో లక్ష ఎకరాలకు పైగా పోడు భూములను చెంచులు,గిరిజనుల స్వాధీనంలో ఉంది.భూములకు పట్టాలు ఇవ్వాలని గత ఏడాది కాలంగా గిరిజనులు చెంచులు ఆందోళన చేస్తున్నారు.పాలకులు మాత్రం స్పందించడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా ధరణి కంటే ముందు ప్రభుత్వ భూములకు అసైన్‌మెంట్ కమిటీ ద్వారా పట్టాలు ఇచ్చేవారు. కానీ ధరణి వచ్చిన తర్వాత అసైన్డ్ ఆప్షన్ ఎత్తేశారు. దీంతో రైతులకు పట్టాలు కావడం లేదని తెలిపారు.ముఖ్యంగా ధరణిలో అనేక సమస్యలున్నాయి .పేరు మార్చడానికి, తప్పులు సరిదిద్దడానికి మిస్సింగ్ నెంబర్లను తిరిగి పొందుపర్చడానికి నానా యాతనలు పడుతున్నామని తెలిపారు. గతంలో పట్టా పాసు పుస్తకాలు వారం రోజుల్లో వచ్చేది. ఇప్పుడు రెండు నెలలు దాటినా పాసు పుస్తకాలు రావడం లేదని గుర్తుచేశారు. .

రైతు బందుకు దూరమే

పట్టాలులేని రైతులకు రైతు బందు రావడం లేదు.చిన్న మార్పులు చేస్తే.. 50 వేల ఎకరాలకు రైతు బందు వచ్చే అవకాశాలున్నాయి. గతంలో పట్టాలున్న వారికి సైతం ఇప్పుడు పట్టాలు రాలేదు. ధరణి మార్పులు వచ్చిన తర్వాత సొంత భూములకు పట్టాలు లేని వారు ఉమ్మడి జిల్లాలో 30 వేల మంది రైతులున్నారు. వీరంతా పేదలే. ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నవారే.ఇప్పటికే రెండు ఏండ్లుగా రైతు బందు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా రైతు బందు వచ్చే విధంగా ధరణిలో మార్పులు చేసి పోడు, ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు.కల్వకుర్తి మండలం శుద్దకల్ గ్రామంలో వందల ఏండ్లనుంచి వెంకటమ్మ, గౌరమ్మ, రామచంద్రమ్మ, మాసమ్మ అనే రైతులు ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నారు. వీరి తాతల పేర భూమి ఉన్నా వీరి పేర మారడం చేయడం లేదని మండిపడ్డారు.ఇటంటి కేసులు అనేకం ఉన్నాయి. రైతులను దృష్టిలో ఉంచుకొని భూ సమస్యలను పరిష్కారం చేయాలని రైతులు, నాయకులు కోరుతున్నారు.

ఇక నుంచి కొనుగోలు దారులకు ఎటువంటి ఇబ్బందులుండవు. డాక్యుమెంట్ల బాదలు, కాలయాపన దళారుల బెడదలు ఏమీ లేకుండా చేయడానికే ధరణి తీసుకొచ్చామని ప్రభుత్వాలు చెప్పారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న పది నిమిషాల్లో పట్టా మీ చేతుల్లోకి వస్తోందని ఉదరగొట్టారు.ఇప్పుడు ధరణి అంటేనే రైతులు దడుసుకుంటున్నారు.పట్టామార్పిడీ మొదలుకొని చిన్న మార్పులకు సైతం నెలల తరబడి తిరగాల్సి వస్తోంది. ముఖ్యంగ ప్రభుత్వ భూములు, పోడుభూములకు పట్టాలు ఇవ్వడం లేదు.దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారు.ఇప్పటికైనా ధరణి ద్వారా సమస్యలు పరిష్కారం చేయాలని పలు పార్టీల నాయకులు కోరారు.

30 పడకల ఆస్పత్రి పనుల పరిశీలన

నవతెలంగాణ- బాలానగర్

జడ్చర్ల మండలంలో పెద్దవిరాల గ్రామంలో 30 పడకల ఆసుపత్రిని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోమవారం జడ్చర్ల మండలంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పర్యటనలో భాగంగా మార్గమధ్యంలో పెద్దఆదిరాల గ్రామంలో నిర్మిస్తున్నా 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రినిని పరిశీలించారు.ఆసుపత్రి నిర్మాణ ప్రక్రియ గురించి కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ.. సివిల్ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఆసుపత్రి నిర్మాణంలో ఎటువంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. త్వరలోనే ఆసుపత్రి నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.అనంతరం గ్రామంలో నిర్మిస్తున్నా అయ్యప్పస్వామి దేవాలయాన్ని పరిశీలించారు. అనంతరం బాలానగర్ మండల పరిధిలోని చిన్న రేవెల్లి గ్రామంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రమౌళి, ఎంపీటీసీ, గ్రామ పెద్దలు జాతరలో పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిడ్జిల్

పేదల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని పేద ఆడపిల్లలకు మేనమామగా ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష 116 రూపాయలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్ల కోల లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీవో సమాస మందిరంలో 18 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య జెడ్పిటిసి శశిరేఖ బాలు , ఎంపీపీ కాంతమ్మతో కలిసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారి అందరికీ అందించడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం మున్ననూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ 46 వేల రూపాయల చెక్కును సర్పంచ్ జంగయ్య ఎంపిటిసి సుదర్శన్ తో కలిసి అందజేశారు.కార్యక్రమంలో సర్పంచులు నారాయణరెడ్డి, భాస్కర్ నాయక్ , ఎంపీటీసీలు గౌస్ , పిఏసిహెచ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,తహసీల్దార్ రాజీవ్ రెడ్డి, ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీ ఓ అనురాధ ఉప తాసల్దార్ గీతారెడ్డి, మండల గిద్దవారి రామాంజనేయులు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు యాదవ్, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి , బాల్ రెడ్డి బాబా,సుకుమార్,మంగలి నర్సిహ్మా, భీమ్రాజ్ ,బంగారు ఉన్నారు.

3న రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర

నవతెలంగాణ- జడ్చర్లటౌన్

రవాణారంగకార్మికులసంఘర్షయాత్రను జయప్రదం చేయండి. సిఐటియు జిల్లాసహాయకార్యదర్శి తెలుగు సత్తయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20 లక్షలకు మందికి పైగా కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారు, ప్రధానంగా ఆటో టాక్సీ, గూడ్స్, రవాణా, స్కూల్ బస్సుల, వంటి వాటిల్లో పనిచేస్తున్నారు. వీరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మోటారు వాహన చట్టం 2019 ని సవరించాలి ఆర్టీసీని పరిరక్షించాలి ఆర్టీసీ కార్మికులపై ఆంక్షలు ఎత్తివేయాలి, పెట్రోల్ ,డీజిల్, గ్యాస్, ధరలు తగ్గించాలన్నారు. హైవేలపై ఏర్పాటు చేసిన స్పీచ్ ను తగ్గించాలి కార్మికులు కోరుకున్న చోటనే అడ్డాలు, పార్కింగ్ స్థలాల,ను ఏర్పాటు చేయాలి ప్రమాద బీమా 10 లక్షలు, ఇవ్వాలి అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్, ఈఎస్ఐ, పీఎఫ్, సౌకర్యం కల్పించాలి. జనవరి 3న ఖమ్మం నుండి జీపు యాత్ర ప్రారంభమై జనవరి 11 వరకు యాత్ర సంగారెడ్డి వరకు ఉంటుందన్నారు. 2019 యాక్ట్ భారత రాజ్యాంగం ప్రకారం రవాణా అనేది రాష్ట్రాల పరిధిలో ఉన్నది కానీ కేంద్ర ప్రభుత్వం ఎం వి యాక్ట్ 2019 ముందుకు తీసుకువచ్చి మొత్తం రవాణా రంగాన్ని కేంద్రం స్వాధీనం చేసుకుంటుంది ఈ కార్యక్రమంలో జంగయ్య, బాలరాజ్ ,శివ,లు పాల్గొన్నారు.

' పల్లె పల్లె ఎగరాలి పవనన్న జెండా '

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ నియోజకవర్గం గట్టునెలికుదురు గ్రామంలో శ్రీ వంగ లక్ష్మణ్ గౌడ్ గడప గడపకు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజాల్లోకి తీసుకెళ్తూ వంగ లక్ష్మణ్ గౌడ్ పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఇల్లులు తిరుగుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ జన సైన్యం పార్టీని పరిచయం చేస్తున్నాడు. ఇప్పటివరకు అనేక పార్టీలు చూశారు. సామాజిక న్యాయం కోసం పోరాడే పవన్ కళ్యాణ్ పార్టీకి అవకాశం కల్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ ముఖ్య నాయకులు గోపాస్ కుర్మన్న, గోపాస్ రమేష్, నారముళ్ళ రవీందర్, దేశమోని రాజేష్, సూర్య లింగం నాయక్, వంశీ, మహేష్, ఉన్నారు.

'సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం '

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రైతు శ్రేయస్సు, సబ్బండ వర్గాల సంక్షేమ ఎజెండాగా దేశ రాజకీయాలలో ఆవిర్భవించిన బీఆర్ ఎస్ పార్టీకి అన్ని వర్గాల ప్రజల మద్దతు లభిస్తుందని ఆ క్రమంలోనేతాను బీఆర్ఎస్ పార్టీలో చేరానని ఆ పార్టీ నాయకుడు హనీఫ్ అహ్మద్ స్పష్టం చేశారు. జిల్లా ఈద్గా కమిటీ కార్యదర్శి నూరుల్ హసన్ గృహంలో సోమవారం ముస్లిం పెద్దల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనీఫ్ అహమ్మద్ మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద విధానాలతో దేశం విచ్చినమైపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన మతోన్మాదతో ఎజెండాతో రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇస్తున్నదని ఆరోపించారు. రైతు సంక్షేమానికి స్వస్తి పలికారని, కనీస మద్దతు ధర కోసం ఢిల్లో పోరాటం చేసిన రైతులు దాదాపు 800 మంది మృత్యువాత పడ్డారని తెలిపారు. అయినా కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను వీడటం లేదన్నారు. వ్యవసాయ మోటార్లకు కరెంటు మీటర్లు పెట్టి అధిక బిల్లులు వసూలు చేయాలని చూస్తున్నారు.సీఎం కేసీఆర్ మార్గ నిర్దేశనంలో మంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ సహాయ సహకారాలతో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తన శాయశక్తులా, శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రెహమాన్ సోఫీ ఆర్టీసీ రిటైర్ కార్మికుల సంఘం నాయకులు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సమద్ ఖాన్, జనాబ్ అజీజ్ ఎన్నారై, అహమద్ బిన్ బా అజార్, మహమ్మద్ ఇస్మాయిల్, అమీర్ సోహెల్, సయ్యద్ మహమ్మద్, మహమ్మద్ ఇమారుల్ హఖ్, మహమ్మద్ రషీద్, గౌస్, మహమ్మద్ అన్సార్, జమీర్ పాషా, మహమ్మద్ మోజం, సయ్యద్ ఫైజ్, సయ్యద్ సికందర్ , హఫీజ్ అలీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

చెక్కులందజేత

నవతెలంగాణ-బాలానగర్

అర్హులైన మహిళాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. బాలానగర్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో 80 మంది లబ్ధిదారులకు 9 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో చేస్తున్న ముఖ్యమంత్రి అభివృద్ధి పనులను ఇతర రాష్ట్రాల మంత్రులు చూసి తమ తమ రాష్ట్రాలలో అభివృద్ధి చేయబోతున్నారని ఎమ్మెల్యే అన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ మహిళలకు, వికలాంగులకు పెన్షన్లు, ప్రతిఇంటికి తాగునీరు అందించడంలో తెలంగాణ ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు.బాలానగర్ మండలానికి 87 కోట్ల 87 లక్షల రూపాయలు వచ్చాయన్నారు. మాయమాటలు చెప్పే వారికి నమ్మరాదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కమల, జెడ్పీటీసీ జరుపుల కళ్యాణి , జిసిసి చైర్మన్ వాల్యే నాయక్. లు లక్ష్మణ్ నాయక్. మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని. తహసీల్దార్ శ్రీనివాస్. ఎంపీడీవో కృష్ణారావు. జగన్ నాయక్ .లింగు నాయక్. వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీల పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామములో జిముకల శివకూమార్(22) ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ విషయన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలిసిన వెంటనే స్పందించి సంతాపం ప్రకటించారు. అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంటయ్య, శేఖర్ గౌడ్, ఉపసర్పంచ్ వెంకటయ్య గౌడ్, గొడుగు శ్రీనివాస్, సాయి మల్లేష్, బాల్ చెన్నయ్య, శ్రీనివాస్, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామనికి చెందిన కమలమ్మ (71) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, ముస్తాఫా, బ్యాగరి శేఖర్, వెంకటయ్య, అంజయ్య, రాజేందర్ రెడ్డి, శేఖర్, రమేష్, లింగం, మల్లేష్, జంగిర్, యాదయ్య, వెంకటయ్య గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

పెరిగిన స్నాక్స్ ధరలు ?

నవతెలంగాణ -బాలానగర్



రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు పెరగటంతో హోటల్ యజమానులు తినుబండారాల పైన సుఖాన్ని ఒకేసారి ధరలను పెంచారు. ఈనెల 1వ తేదీ నుండి మధ్యాహ్నం భోజనానికి ప్లేట్ ధర 80 రూపాయలు చికెన్ బిర్యానీ 130 రూపాయలు స్నాక్స్ సమోసా 15 రూపాయలు టి పది రూపాయల చొప్పున ధరలను హెూటల్ యజమానులు 1వ తేదీ నుంచి ధరలను పెంచేయడంతో తినుబండారు ప్రయాణికులు తినుబండార వస్తువుల నాణ్యత లేకపోయినప్పటికీ ధరలు పెరిగాయని నూతన సంవత్సర కానుకగా యజమానులు వ్యాపారస్తులు ధరలను పెంచేశారు. ఇదేమిటి అని కొందరు ప్రశ్నించగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయి అందుకే మేము కూడా పెంచామని చేతిలో చేశారు ధరలు పెంచిన తినుబండారాల వస్తువుల పైన నాణ్యత లేదని కొందరు వాపోయారు.

డీలర్ల కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ- మిడ్జిల్

అర్హులైన డీలర్ల కుటుంబ సభ్యులకు పింఛన్లు మంజూరు చేయాలని మండలానికి వచ్చిన జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి డీలర్ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది డీలర్లు నిరుపేద కుటుంబాల్లో ఉన్నారని అర్హులైన వారికి కూడా పించర్లు మంజూరైన మండల అధికారులు పెన్షన్లు ఇవ్వడం లేదని తెలిపారు. చాలా మండలాలలో డీలర్ల కుటుంబాలకు పింఛన్లు ఇస్తున్నారని జడ్చర్ల నియోజకవర్గంలోని పింఛన్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి అర్హులైన డీలర్లకు కుటుంబాలకు పింఛన్ మంజూరు చేపిస్తారని ఆమె ఇచ్చారు. అనంతరం జడ్చర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు నాగరాజుకు డీలర్ సంఘం ఆధ్వర్యంలో శాల్లో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు మార్కండేయ, కృష్ణమూర్తి, బాలస్వామి ,రామ్ రెడ్డి, ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

జాప్యం లేకుండా ప్రజా ఫిర్యాదులు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రజావాణి తో పాటు, వివిధ సందర్భాలలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన నూతన కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి ఫిర్యాదులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులు, అదేవిధంగా వివిధ రకాల సమస్యలపై ప్రజలు సమర్పించిన అన్ని ఫిర్యాదులను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని అన్నారు.ప్రజలు వారి సమస్యలు పరిష్కారం అవుతాయి అన్న భరోసాతో జిల్లా కేంద్రానికి వచ్చి ఫిర్యాదులను సమర్పిస్తున్నారని ,అందువల్ల వీలైతే తక్షణమే వారి ఫిర్యాదులను పరిష్కరించేందుకు చూడాలని తెలిపారు.ఒకవేళ వీలుకాని పక్షంలో ఎందుకు పరిష్కరించడం లేదో పూర్తి వివరణ ఫిర్యాదుదారుకు తెలిపాలన్నారు. ఉన్నతాధికారుల పరిధిలో పరిష్కారం అయ్యే సమస్యలకు వారి దృష్టికి తీసుకు వెళ్ళడమే కాకుండా, ఆ సమస్య పరిష్కారం అయ్యేవరకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సోమవారం 116 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. కొన్ని ఫిర్యాదులు జిల్లా కలెక్టర్ అప్పటికప్పుడే జిల్లా అధికారులను తన దగ్గర పిలిపించుకొని పరిష్కరించే ప్రయత్నం చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురు జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావు, జడ్పి సీఈవో జ్యోతి ,స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ ,ఆర్డీవో అనిల్ కుమార్ ,డిఆర్డిఓ యాదయ్య జిల్లా అధికారులు ఉన్నారు.

' ఏఎల్‌ఓ 1,2 సర్కిల్స్ కార్యాలయాలు పట్టణంలోనే ఉంచాలి '



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఏ ఎల్ ఓ ఒకటి మరియు రెండు సర్కిల్ కార్యాల యాలు పట్టణంలో ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పిఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు విజయకుమార్ కోరారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్ర పట్టణంలో కార్మిక శాఖ కార్యాలయం నందు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ , అసిస్టెంట్ లేబర్ అధికారులుసర్కిల్1,2 ఉండేవారిని తెలిపారు. వీరిలో డీసీఎల్,ఏసీఎల్ జిల్లాస్థాయి అధికారులు. ఏ ఎల్ ఓ సర్కిల్ 1 సర్కిల్ 2 అధికారులు మహబూబ్ నగర్ పట్టణము మరియు కొన్ని మండలాలకు మాత్రమే సంబంధించిన అధికారులు. అసిస్టెంట్ లేబర్ అధికారులు కార్మికుల క్షేత్రస్థాయి పరిశీలన చేయవలసి అవసరం ఉందన్నారు . భవన నిర్మాణ మరియు ఇతర రంగాల కార్మికులకు నిరంతరము అసిస్టెంట్ లేబర్ అధికారుల వద్ద వివిధ సంక్షేమ పథకాల అమలు నిమిత్తం కలవడానికి వస్తారని వారు అన్నారు. డీసీఎల్,ఏసీఎల్ లతోపాటు ఏఎల్ఓ లను కూడా నూతనంగా నిర్మాణం చేయబడ్డ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకి మార్చడం కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఏఎల్ఓ సర్కిల్ 1 మరియు 2 అధికారులను మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోనే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అసిస్టెంట్ లేబర్ అధికారులను నూతన కలెక్టరేట్ కార్యాలయంలోకి మార్చడం వల్ల కార్మికులకు ప్రయాణ ఖర్చుల భారము మరియు సమయము వృధా చేయబడుతుందని వారు ఆవేదన వెలిసించారు. కావున జిల్లా కలెక్టర్ గారు కార్మికులపై సానుకూలంగా స్పందించి అసిస్టెంట్ లేబర్ అధికారుల కార్యాలయాన్ని టౌన్ లోనే పెట్టాలని వారు డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందిస్తూ తక్షణము ఏఎల్ఓ 1,2 సర్కిల్ అధికారులు తమ కార్యాలయాన్ని మహబూబ్నగర్ పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కార్మికుల ఇబ్బందులను గమనంలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ గారు తక్షణమే స్పందించడం పట్ల టిఎస్పియు నాయకులు కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జలీల్ పాషా జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

'8న పది టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయండి '



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ న జరిగే మోడల్ పరీక్ష విజయవంతం చేయాలని డాక్టర్ ప్రతిభ అన్నారు. సోమవారం టాలెంట్ టెస్ట్ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల్ని సిద్ధం చేసేందుకు ఎస్ఎఫ్ఐ పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాటాలతో ముందుకు వెళుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థులను చదువులోనూ ముందు ఉంచాలని కోరుకుంటూ, జనవరి 8వ జిల్లా స్థాయి పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహిస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ ప్రముఖ విద్యావేత్త చుక్క రామయ్య గారిచే రూపొందించ బడుతున్న ప్రశ్నాపత్రం 100 మార్కులతో జనరల్ సైన్స్ 15. బయలాజికల్ సైన్స్ 15,గణితం30, సోషల్20, ఇంగ్లీషు 10, తెలుగు10. మొత్తం 100 మార్కులు బిట్స్ రూపంలో ఉంటుందని తెలిపారు. జిల్లాలో టాప్ విద్యార్థులకు మొదటి బహుమతి 10000.మరియు షీల్డ్. రెండవ బహుమతి 5000.షీల్డ్. మూడో బహుమతి 3000. షీల్డ్ , ప్రతి స్కూల్ కి మొదటి, రెండవ, బహుమతి ఉంటుందని తెలి పారు. ఈ పరీక్ష నిర్వహించడానికి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయా లలే లక్ష్యంతో ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుంది. ఈ మోడల్ పరీక్షలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరు తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్, ఉపాధ్యక్షుడు ఈశ్వర్, నాయకులు నందు, బత్తలయ్య రాము, మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.

'సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి '



నవతెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయితీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఇందిరాపార్క్ పోలీసులు భగ్నం చేశారని వారు అన్నారు. రాష్ట్ర పార్టీ చేపట్టిన ఈ ఆందోళన పోలీసులు అడ్డం పెట్టుకొని ఉద్యమాలను ఆపితే టీఆర్ఎస్ పార్టీ కాలగర్భంలో కలిసి పోతుందని వారు అన్నరు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంచాయతీ సర్పంచులకు చెల్లించవలసిన బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు.

మిడ్జిల్ : గ్రామాల అభివృద్ధిలో మొదటి ప్రాధాన్యత వహిస్తున్న సర్పంచ్ల సమస్యల కోసం ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పోరాటం చేస్తే అరెస్టు చేయడం ఏమిటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, మిడ్జిల్ ఎంపీటీసీ గౌస్ ,ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు . టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రములోని సర్పంచుల సమస్యలపై పోరాటం చేసే తరుణంలో ధర్నాచౌక్ వద్ద సోమవారం నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి మిడ్జిల్ నుండి పెద్ద సంఖ్యలో బయల్దేరుతున్న కాంగ్రెస్ పార్టీ సోమవారం తెల్లవారుజామున స్థానిక పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషను తరలించారు ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్, జహీర్, ఆదాము, బీరయ్య, రామ్ గౌడు, ఉస్మాను, పర్వతాలు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గండీడ్ : సర్పంచుల సమస్యల గురించి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు సోమవారం ఉమ్మడి గండీడ్ మండలానికి చెందిన సర్పంచులు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర సర్పంచుల ధర్నాను పోలీసులు భగ్నం చేసి మహబూబ్‌నగర్ జిల్లా ఉమ్మడి గండీడ్ మహ్మదాబాద్ మండలాల సర్పంచులను అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసి వాహనాలను ఎక్కించిన క్రమంలో బలంగా తోయడం వల్ల గండీడ్ మండలానికి చెందిన సల్కర్ పేట్ గ్రామ సర్పంచ్ జితేందర్ రెడ్డి మోకాలుకు బలమైన గాయంఅయింది. ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గండీడ్ మండలం సర్పంచులు, పుల్లారెడ్డి, జితేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు కె యం నారాయణ, మండల సంయుక్త కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, తదితరులను అరెస్టు చేసి రామ్ గోపాల్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించారు.



డి చంద్రయ్యకు సీపీఐ(ఎం) ఘన నివాళి

నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి డి చంద్రయ్య మృతి వామపక్షాలకు తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ అభిప్రాయపడింది. కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న డి చంద్రయ్య వనపర్తి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు తుది శ్వాస విడిచారు. విషయం తెలిసిన వెంటనే సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ బృందం డి చంద్రయ్య స్వగృహం చేరుకొని భౌతికాయానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ పూలదండ వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యూటీ పార్లర్ ప్రారంభం

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డులో పాత విశ్వభారతి హైస్కూల్ ఎదురుగా నూతన ఎస్ఎస్‌బ్యూటీ పార్లర్ ను చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ ప్రారంభించారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ కె. రవికుమార్, కౌన్సిలర్లు చెన్నయ్య, మాండ్ల రామకృష్ణ ,మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు, మండల బిఆర్ఎస్ నాయకులు రవికుమార్ యాదవ్, మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించండి

• ప్రజావాణి ఫిర్యాదులపై కలెక్టర్ ఆదేశం



నవతెలంగాణ- వనపర్తి

ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి, దరఖాస్తుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష జిల్లా అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడిఓసి. సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి జనరల్ కేటగిరీ నుండి (26) దరఖాస్తులను, పెన్షన్లకు సంబంధించిన (8) ఫిర్యాదులు, మొత్తం (34) దరఖాస్తులను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు పెట్టుకున్న అర్జీలకు అధికారులు ప్రాధాన్యం ఇచ్చి వెంటనే పరిష్కరించే దిశగా కృషిచేయాలని ఆమె తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సకాలంలో అమలు చేసి, లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయాలని ఆమె సూచించారు. ప్రతి జిల్లా అధికారి తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తూ,ప్రజలకు సేవలను అందించి, అందరి సమన్వయంతో వారి అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వనపర్తి : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 5 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ కే అపూర్వరావు తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 05 మంది ఫిర్యాదు దారులు వచ్చారన్నారు. భూమికి సంబంధించిన ఫిర్యాదులు నాలుగు, పరస్పర గొడవలకు సంబంధించి ఒక ఫిర్యాదు అందినట్లు తెలిపారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె,అపూర్వరావు స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

సమాచార పరిరక్షణ సమితి మండల కోఆర్డినేటర్‌గా లక్ష్మణ్

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన తెలుగు లక్ష్మన్ సమాచార హక్కు పరిరక్షణ సమితి వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కోఆర్డినేటర్ గా నియమించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంస్థ యొక్క నియమ నిబంధనలు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని పేర్కొన్నారు .జాతీయ అధ్యక్షులు బొమ్మన బోయిన కేశవులు, జాతీయ కోఆర్డినేటర్ ఉత్తరయ్యకి రాష్ట్ర కోఆర్డినేటర్ కెఉషారాణికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

పీజీ సెంటర్ లో స్పాట్ అడ్మిషన్స్ కు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని యూనివర్సిటీ పీజీ సెంటర్లో స్పాట్ అడ్మిషన్స్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎం ఏ ఇంగ్లీష్ ఎమ్మెస్సీ బోటనీ కెమిస్ట్రీ మైక్రో బయాలజీ ఫిజిక్స్ జువాలజీ కోర్సులలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కొరకు అర్హత పరీక్ష రాసిన మరియు అర్హత పరీక్ష రాయని ఆసక్తిగల అభ్యర్థుల నుండి నేటి నుండి ఐదవ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని పీజీ సెంటర్ లో సంప్రదించాలని ఆయన కోరారు. వివరాలకు 9959 28 1288 నంబర్ను సంప్రదించాలని కోరారు.

'పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి '

నవతెలంగాణ- వీపనగండ్ల.

పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని బీఎస్పీ ఆధ్వర్యంలో తహసీల్దార్ పాండు నాయక్ వినతి ప్రతాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శి బొల్లి, కురుమయ్య మాట్లాడుతూ పత్తి పండించిన రైతులకు 15వేల రూపాయల గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఎరువులు విత్తనాలు ధరల తో రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అధిక వర్షాలకు దిగుబడి తగ్గిపోయిందన్నారు పత్తి రైతులకు మద్దతు ధర ప్రకటించాలని లేకుంటే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి కేశపాక ,వెంకటేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పరమాల , ప్రకాష్ చిన్నంబాయి మండల అధ్యక్షులు దేవుని ,రాజు, ప్రధాన కార్యదర్శి బాలు విధాత, రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు

మాజీ సైనికుల క్యాలెండర్ ఆవిష్కరణ



వనపర్తి : వనపర్తి జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ 2023 నూతన సంవత్సర క్యాలెండరును మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ సైనిక సభ్యులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరి ంచారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు నంద కుమార్ , ప్రెసి డెంట్ వెంకట రెడ్డి, ఉపాధ్యకులు అశోక్, సెక్రెటరీ శ్రీనివాసులు, కోషధికారి నాగి రెడ్డి ఉన్నారు.

స్వచ్ఛందంగా రక్తదానం చేయండి

నవతెలంగాణ- వనపర్తి

18 సంవత్సరాలు దాటిన యువతి యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న రోగుల ప్రాణాలను కాపాడాలని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఖాజా ఖుతుబుద్దీన్ పిలుపునిచ్చారు. ఆదివారము జనవరి ఒకటవ తేదీన వనపర్తి పట్టణ పాతకోట నివాసి ఎస్.కిరణ్ కుమార్ రక్తనిధి కేంద్రంలో స్వచ్ఛందముగా 6వ సారి రక్తదానం చేశారని ఆయన తెలిపారు. 2022 సంవత్సరం డిసెంబర్ 31 న నిస్వార్థ సంస్థ అధినేత ప్యారసాని అరవింద నేతృత్వములో 50 మంది యువకులు స్వచ్ఛందముగా రక్తదానము చేశారని తెలిపారు. ప్రస్తుతము వనపర్తి రక్తనిధి కేంద్రంలో 74 యూనిట్ల రక్త నిలువలు ఉన్నాయని, జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ ఖాజా ఖుతుబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.కిరణ్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకొని 18 సంవత్సరముల వయస్సుగల యువతి యువకులు మూడు మాసాలకు ఒక సారి స్వచ్ఛందముగా రక్త దానము చేసి రక్తము అవసరము ఉన్న వారినీ ఆదుకోవలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2022 సంవత్సరములో 56 క్యాంపులు నిర్వహించి 1987యూనిట్ల రక్తం సేకరించామని ఆయన తెలిపారు.

పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తకోట : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో సోమవారం మండల శాఖ ఆధ్వర్యంలో పీఆర్టీయూ టీఎస్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్,వనపర్తి జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్,కొత్తకోట మండల విద్యాధికారి కృష్ణయ్యలు,పీఆర్టీయూ వనపర్తి జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్,రాష్ట్ర అసోసియేన్ అధ్యక్షులు లక్ష్మయ్య, హైస్కూల్ హెడ్ మాస్టర్ ప్రవీణ్ కుమార్,కొత్తకోట మండల అధ్యక్షులు మిద్దె సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి గోవింద్,గౌరవ అధ్యక్షులు గోపాల్,రాష్ట్ర కార్యదర్శులు సునీల్ కుమార్,శ్రీశైలం,జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య,మండల ఉపాధ్యక్షులు శివకుమార్,ప్రవీణ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హరికకు ఘన సన్మానం



కొత్తకోట : మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన కాల్వగడ్డ బి.హరిక సీపీఎం, ఎస్ఎఫ్ఐ,కేవీపీఎస్ గ్రామ కమిటీల అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వాకిటి బ్రహ్మమ్మ,ఉప సర్పంచ్ రామకృష్ణ రెడ్డి,జి.యస్.గోపి అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ , మాట్లాడుతూ హరిక ఆలిండియా నీట్ ఎగ్జామ్ లో ప్రతిభను చాటి వనపర్తి ప్రభుత్వ కాలేజీ లో ఎంబీబీస్ సీట్ సాధించడం గ్రామానికే గర్వకారణమన్నారు. ఒక రిక్ష కార్మికుని కూతురు ఎంబీబీస్ సీట్ సాధించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి యస్.రాజు, సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్షులు మాండ్ల రాజు, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి వెంకట్ రాములు, గ్రామ పెద్దలకు కాగితాల రామ్ రెడ్డి, కోట్ల రామ్ రెడ్డి, కుర్వ బుచ్చాన్న, బి.మన్నెం, బి.చంద్రశేఖర్ డీలర్ ,సాయ్ బాబా కాంగ్రెస్ నాయకులు, మహేందర్ బీసీ సంఘం నాయకులు సీపీఐ(ఎం) నాయకులు విష్ణు, వెంకటేష్, చిరంజీవి, చెన్నయ్య మనివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

గొల్ల వెంకటయ్య కు 14 రోజుల రిమాండ్



వనపర్తి : టిడిపి నాయకుడు గొల్ల వెంకటయ్య కు వనపర్తి జిల్లా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కేసుకు సంబంధించి వనపర్తి సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. 2022 డిసెంబర్ 19న ముష్టి నాగేశ్వర్ తండ్రి పేరు ముష్టి కిష్టన్న నాగవరం గ్రామం వనపర్తి మండలానికి చెందినటువంటి వ్యక్తి వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో గొల్ల వెంకటయ్య పై ఫిర్యాదు చేశారన్నారు. నాగవరం శివారులో సర్వే నెంబర్ 200లో వారి పూర్వీకుల నుండి సంక్రమించిన తెలంగాణ రాష్ట్ర అసైన్డ్ భూమి వారి అన్నదమ్ములకు మూడు ఎకరాల చొప్పున సాగు చేసుకుంటూ జీవిస్తున్నట్లు వారు తెలిపారు. ఆ భూమి లో మెడికల్ కాలేజ్, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణం గురించి సర్వే చేసే క్రమంలో ప్రభుత్వం ఆ భూమిని ఖాళీ చేసి వారిచ్చే కాంపెన్సేషన్ స్వీకరించి అభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వం కోరిం దన్నారు. అప్పుడు మొదట్లో వారు ప్రత్యా మ్నాయం చూసే క్రమంలో వారితోపాటు భూమి కలిగిన గొల్ల వెంకటయ్య అలియాస్ ఏర్పుల వెంకటయ్య తన రాజకీయ పలుకుబడితో వారి భూములు వారికే ఉండేలా తాను కోర్టులో కేసు వేసి గెలిపిస్తానని వారిని నమ్మించి వారి దగ్గర నాలుగు సంవత్సరాల క్రితం ఫిర్యాదుదారులతో పాటు జగత్ పల్లి యాదగిరి అలియాస్ ముష్టి యాదగిరి, ముష్టి గోపాల్, ముష్టి అంజనేయులు, ముష్టి నాగన్న, ముష్టి అడివన్న, కే ఆంజనేయులు, కే రాములు, కే వెంకటేష్, చీర్లరాములు, చీర్ల శ్రీనివాసులు ఆంగోత్ లక్ష్మణ్ ల దగ్గర సంతకాలు తీసుకొని వారి ఆధార్ కార్డులు కూడా తీసుకొని తన దగ్గర పెట్టుకున్నాడన్నారు. కానీ ప్రభుత్వం సాగు దారులతో చర్చలు జరిపి బీద రైతులైనందున వారి బతుకుదెరువు గురించి, జీవనోపాధి గురించి, ప్రభుత్వం తరఫున కాంపెన్సేషన్ వారికీ ఇష్టపూర్వకంగా ఇచ్చేక్రమంలో ఎమ్మార్వో, కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దానికి వారు అంగీకరించి అట్టి విషయాన్నీ వారు గొల్ల వెంకటయ్యకు కూడా వివరించి వారు చేసినటువంటి సంతకాల పేపర్లు తిరిగి ఇవ్వమని వెంకటయ్యను కోరారని తెలిపారు.దానికి అతను ఇప్పుడు ఇస్తాను, అప్పుడు ఇస్తానని, అక్కడ ఉన్నాయి ఇక్కడ ఉన్నాయి అని చెప్పి కాలయాపన చేసి వారికీ ఇవ్వకుండా అవి ఎక్కడో ఉన్నాయి కనిపిస్త లేవని కాలం దాటవేశాడన్నారు. ఫిర్యాదు దారులు చేసేదేమీ లేక అడిగి అడిగి విసిగి పోయారన్నారు. వారికీ ఈ మధ్యనే సదరు వెంకటయ్య దుర్దేశంతో ప్రభుత్వ భూములపై కలెక్టర్ ఇచ్చిన ప్రొసిడింగ్స్ లను నిలుపుదల చేయాలని గతంలో తమ దగ్గర తీసుకున్న కాగితాలను గౌరవ హైకోర్టు లో వారి అనుమతి లేకుండా దురుద్దేశంతో వారిని మోసగించి తన రాజకీయ ఆధిపత్యం కోసం వారిని పావులుగా వాడుకొని తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో 14 .12.2022న ఒక రిప్పిటిషన్ వారి పేరు మీద దాఖలు చేశాడన్నారు. కానీ వారు ఎటువంటి కేసు వేయలేదు, దానిలో చనిపోయినటువంటి ముష్టి ఆంజనేయులు, ముష్టి నాగన్న లను కూడా పిటిషనర్ గా చేర్చారన్నారు. కానీ వారు చనిపోయి దాదాపు సంవత్సరం అవుతోందన్నారు.దాని కారణంగా ఫిర్యాదు దారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలిసిన కాంపెన్సేషన్ రానివ్వకుండా చేశాడన్నారు. మోసపూరితంగా వారి అనుమతి లేకుండా వారికీ సంబంధం లేకుండా హైకోర్టులో పిటిషన్ వేసి గవర్నమెంట్ వారిని, ఫిర్యాదు దారులను మోసం చేసిన సదరు గొల్ల వెంకటయ్య అలియాస్ ఏర్పుల వెంకటయ్య పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని కోర్టు ఆదేశించింది అన్నారు. ఈ ఫిర్యాదు పై రూరల్ పోలీస్ స్టేషన్లో తేదీ 19.12.2022 నాడు ఒక కేసు రిజిస్టర్ చేసి ఇన్వెస్టిగేషన్ చేస్తున్నట్లు సీఐ తెలిపారు. విచారణలో భాగంగా పైన తెలిపినది నిజమేనని గౌరవ హైకోర్టులో వేసిన పిటిషన్ నెంబర్ 46223/ 2022గా గుర్తించి దానిలో చనిపోయినటువంటి ముష్టి ఆంజనేయులు, ముష్టి నాగన్న పేర్లు కూడా తను బతికున్నట్లే ఫైల్ చేపించినడని రుజువు అయినందున, అందులో భాగంగా 2 జనవరి 2023న ఏర్పుల వెంకటయ్య అలియాస్ గొల్ల వెంకటయ్య ను అరెస్టు చేసి గౌరవ వనపర్తి కోర్టులో హాజరు పరచగా అతనికి 14 రోజులు రిమాండ్ తరలించినట్లు సిఐ పేర్కొన్నారు.

ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులతో వేడుకలు



నవతెలంగాణ వనపర్తి

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అపూర్వరావు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ అభ్యర్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేకు కట్ చేసి అభ్యర్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2023 నూతన సంవత్సరంలో మెయిన్స్ పరీక్షల్లో కష్టపడి చదివి పోలీసు ఉద్యోగాలు సాధించి తమ యొక్క తల్లిదండ్రులు ఆశయాలు నెరవేర్చాలని అన్నారు. ప్రిలిమినరీ మరియు దేహదారుఢ్య పరీక్షల్లో విజయం సాధించిన అభ్యర్థులు మైన్స్ కు సర్వసన్నద్ధం కావాలన్నారు. పేదపిల్లలు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడేందుకు పోలీసుశాఖ ఎప్పటికప్పుడు తగిన తర్ఫీదును ఉచితంగా అభ్యర్థుల కందిస్తూ ప్రోత్సహిస్తుందని చెప్పారు. చదువుకోసం,ఉద్యోగ అవకాశాల కోసం సమాజం నుంచి వివిధ రూపాల్లో ఎప్పటి కప్పుడు ప్రోత్సాహం అందు తుందన్నారు.దానిని అందిపుచ్చుకొని అనుకున్న గమ్యానికి చేరుకోవాలని ఉచిత శిక్షణ అభ్యర్థులకు తెలిపారు.

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అన్ని సమస్యలే : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ- అమరచింత

అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లె గ్రామ సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అన్ని సమస్యలే నెలకొన్నాయని సమస్యలను పరిష్కరించడంలో ఎస్ ఓ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాఘవ పేర్కొన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆయన పరిశీలించారు. అక్కడ ఉన్న విద్యార్థినిల తో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కస్తూర్బా గాంధీ పాఠశాలలో సగం మంది విద్యార్థులకు రాత్రిపూట లైట్ పురుగులు, ఇతర పురుగులు కరిచి చర్మం పై దగ్గర్లో వస్తున్నాయని విద్యార్థుల శరీరమంతా ఎలర్జీగా మారి పుండ్లుగా మారి విష జ్వరాలకు గురవుతున్నారని గుర్తుచేశారు.ఈ పురుగుల నివారణపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. కస్తూర్బా గాంధీ హాస్టల్లో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారులు సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అధికారులకు ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు వినయ్, అక్షర్, రమేష్ వీరితోపాటు విద్యార్థినిలు పలువురు పాల్గొన్నారు.

' సర్పంచ్‌ల నిధులు పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం '



నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సర్పంచ్ ల విషయమై సర్పంచుల పెండింగ్ బిల్లులు రిలీజ్ చేయాలని సర్కారు తీరుతో 11 మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని నివసిస్తూ హైదరాబాదులో ఉన్న ఇంద్ర పార్క్ దగ్గర, సర్పంచుల ముట్టి కార్యక్రమం ఉండేదని ,కావున ముందస్తుగా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసినట్లు వారి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బిసిసి సెల్ నాయకులు గణేష్ ,మాజీ ఎస్ఎస్ఎల్ నాయకులు, ఈ ర్లదిన్నె శ్రీను,మూలమల్ల రాజశేఖర్ రెడ్డి, మూలమల్ల లక్ష్మణ్ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాండ్ల రఘు, మండల కార్యదర్శి మొబైల్ ఖాజా, తిత్తుల చెన్నయ్య ,రవి ప్రకాష్ ,వడ్డే నరసింహ తదితరులు ఉన్నారు.

పెబ్బేరు : మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామస్వరాజ్యాన్ని మంట కలిపే విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నియంత పోకడలతో గ్రామ సర్పంచ్ ల నిధులను నేరుగా వివిధ పథకాలు మళ్లిస్తూ సర్పంచ్ వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్నందుకు నిరసనగా సోమవారంఅధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు హైదరాబాద్ లోని ఇందిరా పార్కు నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన దానికి వెళుతున్న నేతలను పోలీసులు అక్రమంగా స్టేషన్ తరలించారు.ఇందుకు నిరసనగా నేతలు స్టేషన్ లో బైఠాయించారు. అరెస్ట్ అయిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ వర్ధన్ రెడ్డి,సీనియర్ నాయకులు(కౌన్సిలర్లు)కారుపాకుల సువర్ణ వెంకట్ రాములు,తోకల అశ్విని సత్యనారాయణ, జిల్లా యూత్ నాయకులు రంజిత్ కుమార్,టౌన్ యూత్ ప్రెసిడెంట్ రణధీర్ రెడ్డి,పార్టీ ముఖ్యనాయకులు దుపం సర్వేశ్ తదితరులు ఉన్నారు.

శ్రీరంగాపూర్ :- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు,ఏఐసీసీ కార్యదర్శి, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం నిర్వహించారు. కార్యక్రమం లో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాములు యాదవ్, మండల రైతు సంగం కమిటీ అధ్యక్షులు రాముడు యాదవ్, మండల్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, యువజన నాయకులు పురుషోత్తం యాదవ్, మండల్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చందు, శ్రీరంగ పూర్ పట్టణ అధ్యక్షుడు గోవింద్, మద్దిలేటి పాల్గొన్నారు,

అమరచింత : సర్పంచుల హక్కులను పరిష్కరించాలంటూ హైదరాబాదులో ఇందిరా పార్కులో జరుగు ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా ఎక్కడికక్కడే కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని హైదరాబాదులో జరుగు ధర్నాకు వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జుబేర్ అహ్మద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ యాదవ్, శక్తి యాప్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మనస్, బీసీ సెల్ మండల అధ్యక్షులు పోసిరి గారి విష్ణు లను అరెస్ట్ చేసి నిర్బంధించిన పోలీసులు.

పెద్దమందడి :సర్పంచ్ ల నిధులు విడుదలలో ప్రభుత్వ నిర్లక్ష్యంని నిరసస్తూ హైదరాబాద్ ఇందరాపార్క్ దగ్గర టీపీసీసీ పిలిపు మేరకు చెప్పట్టిన ధర్నాకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నాకు వెళ్లకుండా పెద్దమందడి మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో మోజర్ల గ్రామానికి చెందిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ కార్యదర్శి గట్టుమన్నెం, పెద్దమందడి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ లు ఉన్నారు.

వనపర్తి : సర్పంచుల ఆమోదం లేకుండా కేంద్రం 15వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయతీలకు ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం డ్రా చేయడం, ఆందోళనకు సిద్ధమైతే అరెస్టులు చేయటం సరికాదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కేతేపల్లి మాజీ సర్పంచ్ పి. కళావతమ్మ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఇది సర్పంచుల గౌరవానికి భంగకరమన్నారు పంచాయతీ తీర్మానాలు చేయకుండా నిధులు డ్రా చేస్తే సర్పంచులపై చట్టపరంగా చర్య ఉందని, అదే పద్ధతి రాష్ట్ర ప్రభుత్వం చేయటం కంచే చేను మేయటం కాగలదన్నారు. పంచాయతీల కరెంట్ బిల్లులు, ట్రాక్టర్ల వాయిదాలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు తదితర పంచాయతీల అవసరాలకే డ్రా చేస్తే ఆమోదం పొందాల్సిందన్నారు. ఇందిరాపార్క్ వద్ద సోమవారం ధర్నాకు వెళ్లకుండా అరెస్టులు ప్రజాస్వామికమని ఖండించారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రారంభం



వనపర్తి : వనపర్తి జిల్లాకు నూతనంగా మంజూరైన న్యాయ సేవాధికార సంస్థ కార్యాల యాన్ని సోమవారం రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్వల్ భూయాన్ వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా జడ్జి కోర్టు హాల్లో ఏర్పాటుచేసిన ఆన్లైన్ స్క్రీన్ లో తిలకించారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు 23 కొత్త జిల్లాలకు న్యాయ సేవాధికార సంస్థలను మంజూరు చేసిందని, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అధికారి నవీన్ రావు వెల్లడించారు. జిల్లా ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు అందుబాటులోకి వస్తాయని, సంస్థ ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా న్యాయమూర్తి ముజీబ్ అహ్మద్ ఖాన్, సీనియర్ సివిల్ జడ్జి రజిని, జూనియర్ న్యాయమూర్తులు జానకి, రవికుమార్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు భరత్ కుమార్, కార్యదర్శి విజయభాస్కర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

'జిల్లా అధికారుల కృషి అభినందనీయం '



వనపర్తి : జిల్లాలో రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదులో జిల్లా అధికారుల కృషి అభినందనీయమని కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. సోమవారం రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు విషయములో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయించిన జిల్లా పంచాయతీ అధికారి 2,04,000.00లతో మొదటి స్థానంలో నిలిచారని, మిషన్ భగీరథ ఎస్ ఈ 52,000/- రెండవ స్థానములో, జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి 41,505.00 మూడవ స్థానములో ఉన్నారని కలెక్టర్ తెలిపారు. తహసిల్దార్ కొత్తకోట 50,000, ఘన్‌పూర్ ఎంపీడీవో 18,000 చేశారని తెలిపారు. ఈ సంవత్సరానికి జిల్లాలో సభ్యత్వ నమోద్ను ద్వారా 6,00,000 లు వసూలు చేసారని కలెక్టర్ వివరించారు. వనపర్తి జిల్లాలో అత్యధికంగా సభ్యత్వ నమోదు చేసి రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలిపారని, ఇది మనందరికి గర్వ కారణమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ రోజు జిల్లా మహిళ సంక్షేమ అధికారి 20 మంది సభ్యులతో 20, 000, జిల్లా ఎక్సైస్ అండ్ ప్రొహిబిషన్ అధికారి కొత్తకోట సర్కిల్ వారి సబ్యత్వ నమోదు డబ్బులు 41 000, జిల్లా కలెక్టర్ ద్వార చేశారు. జిల్లా అధికారులకు సబ్యత్వ నమోదు గుర్తుంపు కార్డులను జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ కార్యక్రమములో అదనపు జిల్లా కలెక్టర్‌డి. వేణుగోపాల్, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఖాజా ఖుతుబుద్దీన్, జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి .పుష్పలత, జిల్లా ఎస్సీ మహిళా సంక్షేమ అధికారిఎ. నుషిత, ఈఈ మిషన్ భగీరథమేఘారెడ్డి, సుదర్శన్, డాక్టర్ రవిశంకర్, డీఐఈవో జాకీర్ హుస్సేన్, డీఈవో రవీందర్, మున్సిపల్ కమిషనర్. డీపీఆర్వో రషీద్ తదితరులు పాల్గొన్నారు.

ఏంసెట్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



పెద్దమందడి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులు కళాశాలలో నిర్వహించనున్న ఎంసెట్ తరగతులను సద్విని యోగం చేసుకోవాలని పెద్దమందడి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్ కోరారు. సోమవారం స్థానిక జూనియర్ కళాశాలలో ఎంసెట్ కోచింగ్ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని, అధ్యాపకులు రెగ్యులర్ పాఠాలతో పాటు ఎంసెట్ తరగతులను నిర్వహి ంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బృందం పాల్గొన్నారు

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి నిరంజన్ రెడ్డి దంపతులు

వనపర్తి : వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం ఉదయం వనపర్తిలో వెంకటేశ్వర స్వామిని ఉత్తరద్వారం ద్వారా దర్శించుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వారి సతీమణి సింగిరెడ్డి వాసంతి, నందిమల్ల భువనేశ్వరి, శ్యామ్ కుమార్, ఆలయ నిర్వాహకుల, కమిటీ సభ్యులు, పలువురు కౌన్సిలర్లు భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ

పెబ్బేరు : పెబ్బేరు పురపాలక కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సామాజికవేత్త కౌన్సిలర్ మంద అక్కమ్మ మిఠాయిలు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంద అక్కమ్మ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో మంచిగా చదివి మీరు అందరూ అత్యున్నత స్థానాలకు ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయ రాములు ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ అధ్యాపకుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కొత్తకోట : కొత్తకోట మండలం అమడబాకుల గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో పిజిటి ఫిజిక్సుగా పనిచేస్తూ గత ఏడాది అక్టోబర్ లో గుండెపోటుతో మరణించిన మౌలాలి కుటుంబానికి తెలంగాణ మాడల్ స్కూల్ లో పనిచేస్తున్న అధ్యాపకులు సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థులు విరాళాల రూపంలో ఆర్థిక సహాయం చేశారు. ఆ డబ్బులు మొత్తం 6 లక్షల రూపాయలను మౌలాలి కుమారులయిన రేహాన్సు , అద్విక్ ల పేరున చెరో మూడు లక్షల రూపాయలను డిపాజిట్ చేసి ఆ డిపాజిట్ బాండ్లను అతని కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఆదర్శ అధ్యాపకులు తూర్పింటి.నరేశ్ కుమార్ ,చిన్న గోపాల్,టి.ఎస్‌చంద్రశేఖర్ పాల్గొన్నారు.

' విశ్వబ్రాహ్మణులకు 250 కోట్లు ఎప్పుడిస్తారు? '




వనపర్తి : తెలంగాణ ప్రభుత్వం గతంలో విశ్వబ్రాహ్మణ జాతికి ప్రకటించిన రూ.250 కోట్లు ఏమయ్యాయని, తమ జాతికి నేటి వరకు ఆ హామీని సీఎం కేసీఆర్ అమలు చేయకపోవడం సిగ్గుచేటని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరాచారి ప్రశ్నించారు. వనపర్తి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం సమావేశం గణపురం గోపి ఆచార్య అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పరమేశ్వర ఆచారి ,గన్ పూర్ మండల అధ్యక్షుడు గోపి ఆచారి, పానగల్ మండలాధ్యక్షులు ఫిరంగి రవీంద్ర చారి, వీపనగండ్ల మండల అధ్యక్షులు రంగస్వామి ఆచారి, చిన్నంబావి మండల అధ్యక్షులు నాగయ్య ఆచారి, శ్రీరంగాపూర్ మండలాధ్యక్షులు నాగరాజా చారి పెబ్బేరు మండలాధ్యక్షుడు రామచంద్ర ఆచారి కొత్తకోట సీనియర్ నాయకులు నరసింహ ఆచారి మదనాపురం సీనియర్ నాయకులు నరసింహ చారి మదనాపురం మండలాధ్యక్షులు శేఖరా చారి కొత్తకోట కార్యదర్శి రమేష్ ఆచారి పాల్గొన్నారు.

విద్యార్థులకు బుక్స్ ,పలకలందజేత

నతెలంగాణ - అమరచింత

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో బుక్స్ పలకలు స్టేషనరీ, చాక్లెట్లను పంపిణీ చేయడం చేశామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా అన్నారు. సోమవారం అమరచింత, పామిరెడ్డి పల్లె గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలను పంపించారు. మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా దేశాయ్ ప్రకాశ్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో అమరచింతలో బాలికల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పా మిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బండి పావని వెంకటేశ్వర్ రెడ్డి, జెడ్పిటిసి మార్కు సరోజ వెంకటయ్య, సీఆర్పి స్వామి, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రవీణ ,ఆనందలక్ష్మి, విజయ రాణి, ప్రమీల, వీరితో పాటు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
మంగళవారం 3 జనవరి 2023



మంత్రి కేటీఆర్‌ను కలిసిన గోలి శ్రీనివాస్‌రెడ్డి



వెల్దండ: బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను సోమవారం బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయాలని మంత్రి సూచించినట్టు తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదలను వెంటనే పరిష్కరించాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్



కందనూలు: ప్రజావాణికి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదలులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని నాగర్‌కర్నులు జిల్లా అదనపు కలెక్టర్ యస్.మోతిలాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో 46 దరఖాస్తులు రాగా వాటిలో ధరణి భూ సమస్యలు, వృద్ధప్య పింఛన్లు, స్వయం ఉపాధి కోసం దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తులను అదనపు కలెక్టర్ మోతిలాల్, డిఆర్డిఓ నర్సింగ్ రావుతో కలిసి స్వీకరించి సంబంధిత శాఖలకు సిఫారస్ చేశారు. ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికా రులకు సూచించారు.

ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

- మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

నియెజక ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకాక్షించారు. సోమవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఆయన సర్పంచ్‌తో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఆయన వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుని ఆశిస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఆయన వెంట మండల సీనియర్ నాయకులు రామన్‌గౌడ్, మాజీ సర్పంచ్ సురేందర్, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

టీటీడీ చైర్మన్‌ను కలిసిన ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు



నవతెలంగాణ- వెల్దండ

తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్ వై.వి .సుబ్బారెడ్డిని నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ సోమవారం కలిశారు. వైకుంఠ ఏకాదశి పర్వదిన పురస్కరించుకొని తిరుపతిలోసుబ్బారెడ్డి వి శ్రాంతి మందిరంలో కలిసి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఉప్పు ఆంజనేయులు, శ్రీనివాస గౌడ్ తదితరులు ఉన్నారు.

తండాల అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్దపీట

- వెల్దండ ఎంపీపీ విజయ



నవతెలంగాణ-వెల్దండ

మండలంలోని గిరిజన తండాల అభివృద్ధికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పెద్దపీట వేస్తున్నారని ఎంపీపీ విజయ జైపాల్ నాయక్ , వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ నాయక్ అన్నారు. సోమవారం వారు వెల్దండ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా అభివృద్ధికి దూరంగా రవాణా సౌకర్యం లేక ఇక్కట్లు పడుతున్నా గిరిజన తండాలకు బీటి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కృషి వల్ల నిధులు మంజూరు ఆయ్యాయన్నారు. గిరిజనల కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అభివృద్ధిలో భాగస్వాములను చేసే దిశగా కెసిఆర్ పాలన సాగిస్తున్నారని వారు పేర్కొన్నారు. దేశప్రజలందరూ తెలంగాణ అభివృద్ధిని విస్తృతపరచే కెసిఆర్ నాయకత్వానికి బాసటగా నిలబడాలని వారు కోరారు.

ఎంపీ నిధులతో ఐమాస్ట్ లైట్ల ఏర్పాటు



నవతెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు నిధులు రూ. 3 లక్షల తో ఏర్పాటు చేసిన ఐమాస్ట్ లైట్లను సోమవారం గ్రామ సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటేష్ గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో రెండు చోట్ల లైట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన ఎంపీ రాములకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. గ్రామానికి మరిన్ని నిధులు విడుదల చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు జంగయ్య , కో ఆప్షన్ మెంబర్ సర్దార్ , బీరప్ప , నిరంజన్ , జంగాయ్య తదితరులు పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర రూ.15వేలు ప్రకటించాలి

- తహసిల్దార్‌కు బీస్పీ నాయకుల వినతి

నవతెలంగాణ-తాడూర్

పత్తికి మద్దతు ధర రూ. 15వేలు ప్రకటించాలంటూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్తీక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల అధ్యక్షుడు బొందల లక్ష్మణ్ మాట్లాడుతూ పత్తికి క్వింటాల్‌కు రూ.15000 గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు రైతులను నట్టేట ముంచాయని మద్దతు ధర ప్రకటించకుండా మిల్లర్లతో కుమ్మక్కై రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నెముక రైతే కాబట్టి రైతుసుఖంగా ఉంటే దేశం కూడా సుఖంగా ఉంటుందని ప్రభుత్వాలు వారిని ఆదుకోవాలని లేని పక్షంలో బీఎస్పి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు . కార్యక్రమంలో బీఎస్పీ తాలుక ప్రధాన కార్యదర్శి కొ్ట్ర బాలు మండల ప్రధాన కార్యదర్శి బరిగెల మహేష్ రైతులు వెంకటయ్య జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తికి న్యాయం పొందే హక్కు ఉంది

- రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ- కందనూలు

రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ (21) ప్రకారం ప్రతి వ్యక్తికి న్యాయాన్ని పొందేహక్కు ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అన్నారు. సోమవారం రాష్ట్ర హైకోర్టు సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని 23 జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాలను రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ పి. నవీన్ రావు తో కలిసి ఆయన ప్రారంభించారు. అందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యాలయాన్ని జిల్లా కోర్టు సముదాయ భవనంలో వర్చువల్ ద్వారా ప్రారంభించగా జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి జస్టిస్ డి. రాజేష్ బాబు, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, జిల్లా ఎస్పీ కె. మనోహర్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జస్టిస్ సబితా , బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్ మాట్లాడుతూ ప్రయివేట్ లాయర్లను నియమించుకోలేని పేద ప్రజలు సైతం న్యాయం పొందాలనే ఉద్దేశ్యంతో ఆర్టికల్ (21) అనుసరించి 1987 యాక్టు నిబంధన (39)(a) ప్రకారం లీగల్ సర్వీస్ అథారిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉంటాయని తెలిపారు. ప్రయివేట్ లాయర్లను నియమించుకునే స్థితిలో లేని ప్రతి ఒక్కరికి న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా వాదించి న్యాయం చేకూర్చడం జరుగుతుందన్నారు. అదే విధంగా గ్రామ స్థాయిలో ప్రజలకు చట్టాలపై, లీగల్ సర్వీసెస్ అథారిటీ సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి డి. రాజేష్ బాబు మాట్లాడుతూ జిల్లా జ్యుడీషియల్ కోర్టుగా ఏర్పడిన అనతి కాలంలోనే మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీగా మార్పు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మండల లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా ఇప్పటి వరకు గ్రామస్థాయిలో అనేక అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు లాయర్లు పెట్టుకోలేని స్థితిలో ఉన్న వారికి ఉచితంగా వాదించి న్యాయం చేకూర్చడం జరిగిందన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీగా జస్టిస్ సబితకు అదనపు బాధ్యతలతో నియమించడం జరిగిందన్నారు. జిల్లా పాలన యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం తరపున జిల్లా జ్యుడీషియల్ అథారిటీకి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కోర్టు భావన సముదాయాలకు 15 ఎకరాల స్థలం కేటాయించి అప్పగించాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను కోరారు. వచ్చే శనివారం నుండి కోర్టు ప్రాంగణంలో ఉచిత డెంటల్, ఇతర వైద్య సేవలు ప్రారంభిచడం జరుగుతుందని కోర్టు సిబ్బందితో పాటు ఇతర సామాన్య ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా న్యాయసేవాధికార సంస్థ నాగర్ కర్నూల్ జిల్లాలో ఏర్పాటు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ వెనుకబడిన జిల్లా అని, జిల్లాలోని పేద ప్రజలు, నిరక్షరాస్యులు ప్రయివేట్ లాయర్లను పెట్టుకునే స్తోమత లేని వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయం పొందేందుకు దోహదపడుతుందన్నారు. అదేవిధంగా కలెక్టరేట్, ఎస్పీ ప్రజావాణికి ప్రతి సోమవారం ప్రజలు ఫిర్యాదులు తీసుకొని వస్తారని, జ్యుడీషియల్ నుండి ఒక లాయర్‌ను ప్రతి సోమవారం ప్రజావాణికి పంపించాలని, తద్వారా ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుదారులకు సరైన మార్గంలో ఫిర్యాదు చేసి న్యాయం పొందే అవకాశం కలుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కె.మనోహర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ సబిత , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె. స్వరూప, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పి. మౌనిక, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా, బార్ అసోసియేషన్ సెక్రటరీ ఏ. పర్వతరెడ్డి, జ్యుడీషియల్ అధికారులు పాల్గొన్నారు.



విద్యాభివృద్ధికి ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలి

- క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్



నవతెలంగాణ- కందనూలు

ఉపాధ్యాయ సంఘాలు విద్యాభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ (టీపీటీయు) 2023 సంవత్సర క్యాలెండర్‌ను తన ఛాంబర్‌లో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి, విద్యార్థుల సామర్థ్యాలను పెంచేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఉపాధ్యాయ సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అంతకుముందు జిల్లా అధ్య క్షులు సాయిరెడ్డి కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయిరెడ్డి నారాయణ చారి మహిళా కార్యదర్శి అర్చన ఉపాధ్యాయులు శేఖర్ కార్యదర్శి శివ రామకృష్ణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ...

టీఎస్ యూటీఎఫ్ 2023సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం జిల్లా విద్యాధికారి డాక్టర్ యం. గోవిందరాజులు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ యం.శ్రీధర్ శర్మ డీఈఓకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న దృష్ట్యా జిల్లాలో ఇంకా చాలా హైస్కూళ్లలో సబ్జెక్టు టీచర్లు సరిపడా లేరని, విద్యా సంవత్సరం మొదలైనప్పటి నుండి ఉపాధ్యాయుల తాత్కాలిక సర్దుబాటు చేపట్టినా కొరత తీరలేదన్నారు. కొన్ని చోట్ల మూడువందలపైగా విద్యార్థులు ఉన్నా సర్దుబాటు చేయలేదన్నారు. కెజిబివిలకు నిధులున్నా వాటి వినియోగానికి వివిధ నిబంధనలు విధించారన్నారు. కేజీబీవీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.చిన్నయ్య, యం.రమాదేవి, కోశాధికారి జె.బాల్ రాజు, మాజీ అధ్యక్షుడు పి.వహీద్ ఖాన్, జిల్లా కార్యదర్శులు కె.శంకర్, ఎన్.చంద్రశేఖర్, ఆర్.లక్ష్మణ్, యం.శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ ఎన్.నెహ్రూప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు ఎల్.చందూ నాయక్ , హన్మ నాయక్, సుజాత తదితరలు పాల్గొన్నారు.



పీఆర్‌టీయూ టీస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -పెంట్లవెల్లి

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలరామకృష్ణరావు సోమవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్‌టీయూ టీఎస్ ఉపాద్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పోట్లపల్లి నాగరాజు , ధీమా వ్యక్తం చేశారు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాసులు మండల అధ్యక్ష కార్యదర్శులు జగన్మోహన్ రెడ్డి, రామచంద్రయ్య మరియు సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్, ప్యాకెట్ క్యాలండర్...

కందనూలు: నాగర్‌కర్నూల్ డిపోలో ఎస్‌డబ్ల్యూఎఫ్, పాకెట్ క్యాలెండర్ గ్రీటింగ్స్ కార్డ్స్ లను సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ డిపో చైర్మన్ జేడీ నాయక్, జేఏసీ సలహా దారుడు చక్రపాణి గౌడ్, వీఆర్.నాథ్, పర్వతాలు, వెంకటేశ్వర్లు, రాములు, మౌలీ, జగదీష్ కుమార్,నాగయ్య, రాములు, జీవీవీ.రావు, నిరంజన, ఆజనేయులు, అద్దె బస్సుల డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకుల ముందుస్తు అరెస్ట్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

సర్పంచ్‌ల నిధులు, విధులు వారి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నాకు వెళ్తున్న మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవు రాజు, టౌన్ కార్యదర్శి నారాయణ యాదవ్, గడ్డం గఫర్,నీరడి కురుమూర్తి, బోడ చెన్నకేశవులు, బాలు నాయుడు, మరికంటి చెన్నకేశవ, బోడకృష్ణ తదితరులను ఎస్ఐ రమేశ్వర్‌రెడ్డి ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను అణిచివేయలని చుస్తే ఊరుకునేది లేదన్నారు.

వెల్దండ: యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాట్లా డు తూ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజా హక్కులను కాలరాస్తూ అన్ని వర్గాల ప్రజల గొంతునొక్కుతూ ప్రజా సంపదను దోపిడీ చేస్తున్నారని ఆరోపి ంచారు. ఎన్నికలు సమీపిస్తున్న ప్రతిసారీ ఏదో అమలుకాని హామీలను ఇచ్చి అధికారం పొందాగానే ఆ వాగ్దానాలను గాలికి వదిలేసి మరో కొత్త నాటా కానికి తెరలేపుతారని అందుకే రాబోయే ఎన్నికల్లో ప్రజలు గమనించి బీఆర్‌ఎస్ పార్టీని ఆదిలోనే బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.



పోలీసు ప్రజావాణి 6 ఫిర్యాదులు

నవతెలంగాణ -కందనూలు

నాగర్‌కర్నూల్ ఎస్పీ కార్యాలంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 6 ఫిర్యాదు వచ్చినట్లు ఎస్పీ కే.మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఫిర్యాదు దారుల సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



నవతెలంగాణ-కందనులు

నూతన సంవత్సరంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా అధికా రులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సోమవారం కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లడంలో అన్ని శాఖల ఉద్యోగులు, ప్రజలు, మీడియా సహకారం అం దిస్తున్నారని, ఇదే సహకారాన్ని కొనసాగి ంచాలని కోరారు. కొత్త సంవత్సరం జిల్లా ప్రజలందరూ సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

జిల్లా ఎస్పీ కే మనోహర్, అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్, డిఎంహెచ్వో సుధాకర్ లాల్, డిపిఆర్ఓ సీతారాం, డీఈఓ గోవిందరాజులు, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, డిఆర్డిఏ నర్సింగ్ రావు, మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, మార్కెటింగ్ అధికారిని బాలమణి, జిల్లా ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు సీనియర్ పాత్రికేయులు అబ్దుల్లా ఖాన్, జెమినీ సురేష్, శేఖరా చారి, సురేష్, సత్యం, దినకర్, ఉమా శంకర్, అహమదుల్లా ఖాన్, చందు, రాజేష్ తదితర ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి నాయకుల శుభాకాంక్షలు



నవతెలంగాణ -వెల్దండ

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలకు మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు సోమవారం వేరువేరుగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ స్వగృహంలో ఎంపిటిసిలు వెంకటయ్య , రాములు , మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, నాయకులు జైపాల్ నాయక్ తదితరులు, ఎమ్మెల్సీ నారాయణరెడ్డికి టిఆర్ఎస్ నాయకులు కేశమల్ల కృష్ణ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పాలెం వెంకన్న దేవాలయానికి విరాళాలం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని పాలెం గ్రామంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధి కోసం పాలెం పాఠశాలకు చెందిన1977 వ బ్యాచ్ విద్యార్థులు రూ. 5లక్షల చెక్కును ఆలయ చైర్మన్ జున్న శేఖర్ రెడ్డికి సోమవారం అందజేశారు. పాలెం గ్రామానికి చెందిన గంధం నికిత వెంకటేశ్వర్లు రూ.51,116 , నాగర్ కర్నూల్ కి చెందిన కర్లే రేవతి గోవర్ధన్ దంపతులు రూ.51,116 , పెద్దపల్లి గ్రామానికి లక్ష్మీ లక్ష్మణస్వామి దంపతులు 51,116 , నాగర్ కర్నూల్ చెందిన కొత్త శ్రీనివాసులు రూ.51,116 , తెలకపల్లికి చెందిన బాదం శ్రీనివాసులు రూ.51,116 , నాగర్ కర్నూల్ చెందిన విజయలక్ష్మి మనోహర్రావు కుటుంబ సభ్యులు నికిత, స్వాతి రూ.25,116 ఆలయ ప్రాంగణంలో గల శివాలయం ముందు షెడ్ నిర్మాణానికి ఆర్థిక సహా యం అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పి.శ్రీనివాస్‌గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు, ఆలయ కార్యనిర్వాణాధికారి రంగారావు, గంధం వెంకటేశ్వర్లు, కురుమయ్య, బాలస్వామి, గోపాలస్వామి, జున్నా బస్వి రెడ్డి, దాతలు పాల్గొన్నారు.

'ప్రజలకు సేవ చేయడమే డిఎన్‌ఆర్ లక్ష్యం'



నవతెలంగాణ-ఊరుకొండ

ప్రజలకు సేవ చేయడమే డిఎన్ఆర్(ధ్యాప నిఖిల్ రెడ్డి) లక్ష్యమని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం ఊర్కొండ మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాకలి పెద్ద అంజయ్య(50) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు జంగా రెడ్డి ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ పేద, బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పాటును అందిస్తున్న గొప్ప ప్రజానాయకుడు ధ్యాప నిఖిల్‌రెడ్డి అని ఆన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాము, అంజి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నేడు బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాక

నవతెలంగాణ- కందనూలు

బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లాకు రానున్నట్లు బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ డి.అరవిందాచారి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారని బీసీ సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా అంజనేయగౌడ్



ధరూరు: తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా డా. ఈడిగ ఆంజనేయ గౌడ్‌ను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నియమించారు. సోమవారం ప్రగతి భవన్‌లో సీఎం డా.ఆంజనేయ గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అంజనేయులు గౌడ్ నియామకంపై జోగులాంబ జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా అభివృద్ధి కోసం కృషి చేద్దాం: కలెక్టర్ శ్రీహర్ష



నారాయణపేట టౌన్: జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు అధికారులు అందరూ కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం అన్ని శాఖల జిల్లా అధికారులు కలెక్టర్‌ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేసి అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేట జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు అధికారులు అందరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మయాంక్ మిట్టల్, పద్మజ రాణి, ఆర్డీఓ రామచందర్ నాయక్, జిల్లా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు

• గద్వాల కలెక్టర్‌రేట్ కార్యాలయ ఏఓ యాదగిరి



నవతెలంగాణ- ధరూర్

ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్‌రేట్ ఏఓ యాదగిరి అన్నారు. సోమవారం వివిధ సమస్యల పై పిర్యాదులను సమర్పించడానికి వచ్చిన ప్రజల నుండి ఆయన దరఖాస్తుఉ స్వీకరించారు. ప్రజావాణికి ధరణి సమస్యలపై 36 , ఆసరా పెన్షన్ 6 మొత్తం 42 పిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన భూ సమస్యలు , ఆసరా పెన్షన్ లకు సంబంధించిన పిర్యాదులు అన్నింటిని సంబంధిత శాఖలకు పంపించి, వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పరీక్ష కరపత్రాల విడుదల



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించే మోడల్ పరీక్ష కరపత్రాలను సోమవారం పేట డీఈఓ కార్యాలయ ఆవరణలో పర్యవేక్షణ అధికారి నర్సింలు, ఎస్ఎఫ్ఐ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం మోడల్ పరీక్షలు నిర్వహించి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేస్తామని అన్నారు. విద్య అభివృద్ధికి కృషి చేస్తూనే విద్యారంగం సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాశి, సహాయ కార్యదర్శి రవికిరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, నాయకులు నరేష్, మహేష్, శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు అధికారుల శుభాకాంక్షలు



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

జడ్పీ చైర్ పర్సన్ కే. వనజ ఆంజనేయులు గౌడ్‌కు సోమవారం జిల్లా అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ,వర్షాలు సమృద్ధిగా కురవాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, జిల్లా పారిశ్రామిక అభివృద్ధిలో ముందుకు పేట జిల్లా సాగాలని, ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీ చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీ సీఈవో జ్యోతి, పి ర్ ఈఈ నరేందర్, డిఆర్డిఏ పిడి గోపాల్ నాయక్, జిల్లా అగ్రికల్చరల్ అధికారి జాన్ సుధాకర్, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈ, జెడ్పీ కార్యాలయ సిబ్బంది తదితరులు పండ్లు, పూల మొక్కలు, బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

కృష్ణవేణి జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్య తీసుకోండి

• ఇంటర్ బోర్డుకు విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు



నవతెలంగాణ-ధరూర్

తమ కుమారుడు ఆత్మహత్యకు కారణమైన గద్వాల్ పట్టణంలోని శ్రీకృష్ణ వేణి జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలంటూ సోమవారం ధరూర్ మండల పరిధిలోని గార్లపాడు గ్రామానికి చెందిన మల్లేష్, గోవిందమ్మ దంపతులు హైదరాబాద్‌లోని తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డులో ఫిర్యాదు చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమారుడు వెంకటేష్ శ్రీకృష్ణ వేణి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడని గత నెల 15న కాలేజీ యాజమాన్యం ఒత్తిడి వల్ల ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మా కుమారుడు ఆత్మహత్యకు కారణమైన శ్రీకృష్ణవేణి జూనియర్ కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, కళాశాల గుర్తింపు రద్దు చేయాలని కోరారు.

కృష్ణానదిలో సీఎం వియ్యంకుడి అస్థికల నిమజ్జనం



నవతెలంగాణ- ఇటిక్యాల

మండల పరిధిలోని బీచుపల్లి కృష్ణానదిలో సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ వియ్యంకుడు పాకాల హరినాథ్ రావు అస్థికలను ఆయన కుమారులు పాకాల రాజేంద్రప్రసాద్ , శైలేంద్ర ప్రసాద్ నిమ్మజనం చేశారు. వీరికి ఎమ్మెల్యే డాక్టర్ వి. యం అబ్రహం, జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య దగ్గరుండి పూజా కార్యక్రమాలు చేయించారు.వారితోపాటు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ బండారి భాస్కర్, ఎంపీటీసీ నీలి శ్రీనివాస్, బీచుపల్లి సర్పంచ్ నర్సమ్మ సుధాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, దేవాలయ కమిటీ మెంబర్ కృష్ణ సాగర్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ ప్రభుత్వం వచ్చాక అంగన్వాడీ కేంద్రాల బలోపేతం

• రాష్ట్ర గిరిజనాభివృద్ధి, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ- ధరూర్

తెలంగాణ ప్రభుత్వం వచ్చాక అంగన్వాడీ కేంద్రాలలో పేద గర్భిణీలు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం అందజేస్తూ బలోపేతం చేసిందని రాష్ట్ర గిరిజన అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన అనంతరం స్థానిక అతిథి గృహంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, సఖి సెంటర్, భరోసా, చైల్డ్ లైన్, బాల్య వివాహాలపై ,చిల్డ్రన్ హోమ్ తదితరాంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, ఎన్ని పోస్టులు ఖాళీలున్నాయని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పోస్టులు ఎన్ని ఉన్నా వాటిని భర్తీ చేసేందుకు కృషి చేస్తామన్నారు. గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారాన్ని ప్రతిరోజు తప్పక అందించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం అందజేయాలన్నది ముఖ్యమంత్రి ఆశయమని ,అధికారులు తప్పకుండా పర్యవేక్షించిన్చాలని , అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు గతంలో సరిగా అవగాహన లేక ఎవరు వెళ్లలేకపోయారని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక అంగన్వాడి కేంద్రాలకు అన్ని వసతులు కల్పించి బాలమృతం ప్లస్, న్యూట్రిషన్ కిట్ అందజేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో సిడిపివోలు, అంగన్వాడీ టీచర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాన్పులు ఎక్కడ నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. దీనికి అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ సమాధానమిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు జరిగేలా ప్రతి గర్భిణీ కుటుంబ సభ్యులలో అవగాహన కల్పించి అధిక మొత్తంలో ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిపేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆపరేషన్ స్మైల్ ఎలా నడుస్తున్నదని మంత్రి అడిగారు. బాల్యవివాహాలపై మాట్లాడుతూ బాల్యవివాహం జరిగే రోజు కంటే ముందే సమాచారం తెలుసుకొని బాల్యవివాహాలను అరికట్టాలని అన్నారు. తల్లిదండ్రులకు ఒప్పించి పిల్లల ఉన్నత చదువులకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పెళ్లి ఈడు వచ్చాక వివాహం చేసేలా తల్లిదండ్రులకు ఒప్పించాలన్నారు. గ్రామాలలో సర్పంచులతో మాట్లాడి చదువుకునే పిల్లలు ఉంటే అంగన్వాడి కేంద్రాలకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు గ్రామాలలో పర్యటించిన సమయంలో తప్పక అంగన్వాడి కేంద్రాలకు సందర్శించి కేంద్రాల నిర్వహణపై చర్చించాలన్నారు. పూర్తిగా బడికి పోని వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అడగగా ప్రతి మంగళవారం విసిపిసి మీటింగ్ నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నట్లు జడ్పీ డిప్యూటీ సీఈఓ ముసాయిదా బేగం తెలిపారు. చిల్డ్రన్ హోమ్ సొంత భవనం నిర్మాణానికి ఈ నెలలోనే తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. శ్యామ్, మ్యామ్ పిల్లలు ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. 1098, 181 అత్యవసర నెంబర్లను అందరికీ తెలియజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవగాహన లేనందువల్లే గతం లో జరిగిన దిశ సంఘటనలో వారి తల్లిదండ్రులకు ఫోన్ చేశారు, కానీ 1098, 181కి ఫోన్ చేయలేదని అన్నారు. సిడిపిఓలు, సూపర్వై జర్లు సమన్వయంతో పనిచేసి అంగన్వాడీ కేంద్రాలను చురుకుగా నడిపించేలా చర్యలు తీసుకోవాలని ,బాల్యవివాహాలు అరికట్టాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో పని చేసే టీచర్లు తల్లులుగా మారి మనసుపెట్టి ఉద్యోగం చేస్తున్నారని వారి సేవలు ఇంకా విస్తరించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, శిశు సంక్షేమ శాఖ అధికారి ముసాయిదా బేగం, గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాస్, ,చైర్మన్ సహదేవ్, డి డబ్ల్యూ ఓ హేమలత, ఎస్టీ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, సిడిపిఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబదేవిని దర్శించుకున్న మంత్రి

అలంపూర్: అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన ఐదవ శక్తిపీఠం జోగులాంబ దేవి, నవబ్రహ్మ ఆలయాల్లో ఒకటైన బాల బ్రహ్మేశ్వర ఆలయాలను సోమవారం రాష్ట్ర గిరిజనాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ కమిటీ చైర్మన్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి, మంత్రిని ఆలయ శేష వస్త్రాలతో సత్కరించారు. వీరి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమవెంకటేష్, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, డిప్యూటీ సీఈవో ముసాయిదా బేగం, ఆలయ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, సిఐ సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

• ప్రత్యేక పూజలు చేసిన జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ మయాంక్ విట్టల్



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని పేట పట్టణంలోని శైవ క్షేత్రాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని పళ్ళ వీధి అనంతశయన దేవాలయం, సరాఫ్ బజార్‌లోని బాలాజీ మందిరం, సత్యనారాయణ స్వామి దేవాలయం అశోక్ నగర్‌లోని మాత మలలాంటిక దేవి వెంకటేశ్వర స్వామి ఆలయాలలో అధికారులు ,భక్తులు తెల్లవారు జామునుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ మయాంక్ విట్టల్, ఎస్పీ వెంకటేశ్వర్లు దంపతులు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని, పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి చెందాలని జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి రాయియూర్‌లోని వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భగవంతుడు ప్రజలను సుఖసంతోషాలతో ఉంచాలని రైతుల పంటలు సమృద్ధిగా పండాలని కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు సంతోషంతో మెలగాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు.





ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

• పేట కలెక్టర్ కోయ శ్రీహర్ష

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ఫిర్యాదుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను ముచ్చట ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాయాంక్ విట్టల్, పద్మజ రాణి, ఆర్డీవో రామచంద్రనాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణికి 7 ఫిర్యాదులు



నవతెలంగాణ - నారాయణపేట టౌన్

ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ గ్రామాల నుండి 7 ఫిర్యాదులు వచ్చినట్లు డిసిఆర్బి డిఎస్పి వెంకటేశ్వరావు తెలిపారు. బాధితులతో నేరుగా మాట్లాడి వచ్చిన ఫిర్యాదులు చట్ట ప్రకారంగా పరిష్కరిస్తామని తెలిపారు. వివిధ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన ఫిర్యాదులను పోలీస్ అధికారులతో మాట్లాడి ప్రజావాణి ఫిర్యాదులను చట్ట ప్రకారంగా వెంటనే పరిష్కరించాలని తెలిపారు. సివిల్ ఫిర్యాదులు కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

బాధ్యతలు స్వీకరించిన పేట సీఐ



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా జి. రవిబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఐజి కార్యాలయంలో ఇంటలిజెన్స్ సీఐగా విధు లు నిర్వహించిన ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన సిఐ శ్రీకాంత్ రెడ్డి మరికల్‌కు బదిలీపై వెళ్లారు. అనంతరం సిఐ జి.రవిబాబు మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ,శాంతి భద్ర తలు పరిరక్షించడానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటానని, ఇందు కు ప్రజలు సహకరించాలని కోరారు.

పాగుంట వెంకన్నను దర్శించుకున్న గద్వాల డీఎస్పీ

నవతెలంగాణ -ధరూర్

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని గద్వాల డీఎస్పీ ఎన్.సిహెచ్. రంగస్వామి సతి సామెతంగా సోమవారం పాగుంట వెంకటేశ్వర స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీకి ఈఓపిఆర్డీ పురేందర్, అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయ పూల తోటలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఆలయ సభ్యులు, మండల ఎస్సై వెంకటేశ్వర్, ఏఎస్ఐ జిక్కి బాబు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటిసి సభ్యురాలు పద్మ పూజలు



ధరూర్ మండల జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి. స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ ఈఓపిఆర్డీ పురేందర్,అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


దళితుల భూములు తీసుకోవడం అన్యాయం

• బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జ్ పాలెం వెంకటయ్య

నవతెలంగాణ -మాగనూర్

క్రీడా ప్రాంగణం కోసం దళితుల భూములు తీసుకోవడం అన్యాయమని బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జ్ పాలెం వెంకటయ్య అన్నారు. సోమవారం మాగనూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్వాట్ గ్రామ దళితులకు 1984లో అప్పటి ప్రభుత్వం123 సర్వే నంబర్‌లో రెండు ఎకరాల 8 గంటల భూమిలో 26 మంది దళితులకు ప్లాట్లుగా ఇచ్చిందన్నారు. ఇట్టి భూమిని టీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణం పేరుతో ఆ భూమిని తీసుకోవాలనే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దళితుల భూములను అక్రమంగా భారతీయ రాష్ట్ర సమితి డంపింగ్ యార్డులు క్రీడా ప్రాంగణం పేరుతో దళితుల భూములను తీసుకోవడం సరైనది కాదన్నారు . నిరుపేదలైన దళితులు కట్టుకునే స్తోమత లేక ఇండ్లు నిర్మించుకోలేదన్నారు. ఇప్పుడు ఆ ప్లాట్లను తీసుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. ప్రభుత్వం ఈ భూములను తీసుకుంటే బీఎస్పీ సహించదని తెలియజేశారు. ఆ పాట్ల లబ్ధిదారులకు ఇల్లు నిరించుకునుందుకు ప్రభుత్వము రూ.5 లక్షలు మంజూరు చేయాలి లేని పక్షంలో బహుజన సమాజ్ పార్టీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం తహసిల్దార్‌కు వినతి పత్రం అ అందజశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ అర్జున్ రాజ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారి చంద్రశేఖర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కేవీ నరసింహ, వెంకటేష్, హనుమంతు, మల్లేష్, లబ్దిదారులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షుడు



నవతెలంగాణ - అయిజ

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి కేక్ కట్ చేసి జిల్లా ప్రజలు, పార్టీనాయకులు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ మాస్టర్ షేక్షావలి ఆచారి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉత్తనూరు జయన్న కౌన్సిలర్ గిత్తల దేవరాజు గాలి రెడ్డి, ఉప్పరి బసవరాజు, , మద్దిలేటి , పాండురంగ బూమ్ పురం హుస్సేన్ గౌడు దేవబండ లక్ష్మన్న ఏ క్లాస్ పురం రాజు నాయకులు పాల్గొన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-ధరూర్

మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల కార్యాలయాన్ని జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ , ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందుతో కలిసి ప్రా రంభించారు. అనంతరం మహనీయులు మహాత్మా జోతిరావు పూలే,సావిత్రి భాయి పూలే,అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఒక వేదికగా మండల కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ నడిగడ్డ ప్రాంతంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,పేద వర్గాల ప్రజల సమస్యలను పట్టించుకునే నాథుడే లేడని అలాంటి వారి కోసం పేద వర్గాల పక్షాన నిలబడి నీతి,నిజాయితీ, నిబద్ధతతో న్యాయమైన డిమాండ్లతో ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం ప్రతినిత్యం పోరాటం చేస్తూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఒక వేదికగా ఉంటుందని అలాగే మండలం మరియు గ్రామాల పరిధిలో ఉన్న సమస్యలు ఏమైనా ఉంటే ప్రశ్నించడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా కార్యదర్శి లవన్న, సుదర్శన్, రంగస్వామి, మండల ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శిలు కె.రామకృష్ణ, తిప్పన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శాంతన్న,సోషల్ మీడియా ఇంచార్జి మల్లేష్,కార్యవర్గ సభ్యులు మద్దిలేటి,రమేష్, ధరూర్ మండల నాయకులు జగదీష్,జమ్మన్న, ఉప్పేరు రంజిత్ గౌడ్,రాము,సంజీవులు మల్దకల్ మండల నాయకులు విష్ణు,అవనిశ్రీ, లక్ష్మన్న,చిన్న రాముడు, గట్టు మండల నాయకులు ఆలూరు వెంకట్రాములు,కె.టి.దొడ్డి మండల నాయకులు సామియేల్,స్వామి, దేవేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ అంబేద్కర్ సమాధిని దర్శించుకున్న మాలమహానాడు నాయకులు





నవతెలంగాణ -మహబూబ్‌నగర్

మాలమహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కానుగడ్డ యాదయ్య ఆధ్వర్యంలో మాలమహానాడు నాయకులు సోమవారం మహా రాష్ట్రలోని పూణే జిల్లాలో భీమ కోరేగాం మహర్ల విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం బాంబేలోని బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ చైత్ర భూమిలో ఆయన సమాధిని దర్శించుకొని పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ నివసించిన దాదర్ లో రాజగృహాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాడం బాలరాజ్, రాష్ట్ర కార్యదర్శి మిట్టమిది బాలరాజ్ , మాల మహానాడు ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డబ్బా రాములు, వైస్ ప్రెసిడెంట్ బ్యాగారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.